క్లుప్తంగా

రేణుకా పరమేశ్వరునికి కుంకుమాభిషేకం



పామర్రు: స్థానిక అంకమ్మతల్లి ఆలయంలో కార్తిక మాసం పురస్కరించుకుని రేణుకా పరమేశ్వరునికి గురువారం కుంకుమాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు వరదా అప్పారావు మాట్లాడుతూ కార్తిక మాస పూజల్లో పాల్గొనే భక్తులకు ఈ కుంకుమను స్వామిప్రసాదంగా అందజేస్తామని చెప్పారు. రేణుకా పరమేశ్వరునికి ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఈనెల 30వ తేదీన అన్నాభిషేకం ఉంటుందన్నారు.కార్యక్రమంలో కమిటీసభ్యులు కోటి పాండురంగారావు, ఉమామహేశ్వరరావు,మేకా పేరయ్య,కాటూరి మురళీ కృష్ణ పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

ముదినేపల్లి రూరల్: మండలంలో సార్వా వరిసాగు చేసిన రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులతో అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయాధికారి బి.వేణుమాధవ్ సూచించారు. తన కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 2 వేల ఎకరాల్లో వరి కోతలు జరిగినట్లు చెప్పారు. నూర్పిడి ద్వారా వచ్చిన 1,380 టన్నుల ధాన్యాన్ని ఆర్బీకేల ద్వారా సేకరించామన్నారు. 700 ఎకరాలు కోత కోసి ఉన్నట్లు చెప్పారు. వర్షాలు తగ్గుముఖం పట్టేవరకు వరి కోతలు కోయకుండా వాయిదా వేయాలని సూచించారు. కోతలు కోసిన పనలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు పొలాల్లో నిల్వ ఉండే నీటిని బయటకు పోయే విధంగా డ్రెయిన్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తడిసిన వరికంకులు, పనల మీద ఉప్పునీటి ద్రావణాన్ని పిచికారీ చేసుకోవాలని సూచించారు.

పాడి రైతులకు బోనస్ అందజేత

ముదినేపల్లి రూరల్: మండలంలోని వాడవల్లికి చెందిన పాడి రైతులకు స్థానిక పాల ఉత్పత్తిదారుల సహకార సంఘంలో గురువారం బోనస్ పంపిణీ చేశారు. కృష్ణా మిల్క్ యూనియన్ చలసాని ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై 104 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.74,130 బోనస్‌గా అందజేశారు. కార్యక్రమంలో గుడ్లవల్లేరు పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ, పాలసొసైటీ అధ్యక్షుడు ఎం.సుధాకర్, సూపర్‌వైజర్ సీహెచ్ వరప్రసాద్, కార్యదర్శి శ్రీనివాసరావు, సొసైటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

26న రజక ఆత్మగౌరవ సభ

గుడివాడటౌన్: ఈనెల 26వ తేదీ ఆదివారం నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా జరిగే రాష్ట్ర రజకుల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలని రజక సంఘ నాయకుడు, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నయనవరపు శేషుబాబు కోరారు. స్థానిక కమ్మ కల్యాణ మండపంలో గురువారం రజక ఆత్మగౌరవ సభ వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రజక నాయకులు శ్రీనివాసరావు, పి.సాయి, నాగేశ్వరరావు, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

గుడివాడటౌన్(నందివాడ): నందివాడ మండలం అనమనపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన 37 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి వారి విగ్రహావిష్కరణ గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు కొమ్మినేని శ్రీనివాసరావు, కనిజం వీర రాఘవయ్య నేతృత్వంలో అనమనపూడి భక్తుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ విగ్రహావిష్కరణ వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భారీ అన్నసమారాధన జరిపారు.

వైభవంగా పాండురంగని కల్యాణం

ముదినేపల్లి రూరల్: కార్తికమాసం పురస్కరించుకుని మండలంలోని కోమర్రు పాండురంగ స్వామి ఆలయంలో గురువారం స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ కల్యాణంలో పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. గోగినంపాడు సొసైటీ అధ్యక్షుడు కేవీ రామారావు, వైఎస్సార్ సీపీ నాయకులు మోత్రు ఏసుబాబు, కోమటి విష్ణువర్ధన్, కొడవళ్ళ రాంబాబు, గంగాధరరావు, దివి సతీష్, పేర్ని పృథ్వీ పాల్గొన్నారు.

అలరించిన కోటి దీపోత్సవం

పామర్రు: స్థానిక పుట్లమ్మతల్లి ఆలయంలో కార్తిక మాసం పురస్కరించుకుని గురువారం రాత్రి ఆలయ ప్రాంగణంలో కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆలయంలో అమ్మవారికి అభిషేకాలను, శత సహస్ర నామాలతో విశేషంగా పూజలను నిర్వహించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో భక్తులు కోటి దీపాలను వెలిగించారు. దీపపు పూజలను ఘనంగా నిర్వహించారు. నామం, శంఖు, చక్రం, స్వస్తిక్, పద్మం తదితర ఆకారాలతో పాటుగా శివలింగాకారంలో దీపాలను వెలిగించారు. బొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి, సుశీల దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.



అన్నదాతల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి
- అధికారులతో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- భద్రిరాజుపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



భద్రిరాజుపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ప్రజాప్రతినిధులు

తోట్లవల్లూరు: రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని భద్రిరాజుపాలెం రైతుభరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే అనిల్ అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా, సీఎం జగనన్న ఆర్బీకేలను ఏర్పాటు చేశారని, పంట వేసిన దగ్గర నుంచి కొనుగోలు చేసే వరకు ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. వరదల కారణంగా పంట నష్టపోయిన రైతులకు అధిక మొత్తంలో క్రాప్ ఇన్సూరెన్స్ అందించి అండగా నిలిచిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అనిల్‌కుమార్ సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

లంక భూములకు పట్టాలు..

లంకల్లో భూములు సాగు చేసుకుంటున్న రైతులకు ఈ నెల 25న పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అనిల్‌కుమార్ చెప్పారు. దేవరపల్లి, చాగంటిపాడు, సౌత్‌వల్లూరు, నార్త్‌వల్లూరు, రొయ్యూరు గ్రామాలకు కలిపి మొత్తం 1421 ఎకరాలకు గానూ 2891 మంది రైతులకు ఐదేళ్లపాటు లీజు పట్టాలు ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా లంక భూములకు పట్టాలు ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. సమావేశంలో ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ కుసుమకుమారి, ఎంపీడీఓ స్వర్ణలత, సర్పంచ్ కొక్కిలిగడ్డ హేమలత, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీరాజ్ విభాగం జిల్లా కన్వీనర్ మోర్ల రామచంద్రరావు, ఎమ్మెల్యే ప్రోగ్రాం కన్వీనర్ మద్దిరెడ్డి శేషిరెడ్డి, జిల్లా యూత్ ప్రధానకార్యదర్శి మోర్ల పూర్ణప్రసాద్, పీఏసీఎస్ అధ్యక్షుడు చాగంటి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ చాగంటి తిరుమలరెడ్డి, ఆర్బీకే చైర్మన్ పుచ్చకాయల నరేష్‌రెడ్డి, ఏఈఓ లక్ష్మణరావు పాల్గొన్నారు.

కొట్టాడలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



కొట్టాడలో అభివృద్ధి కార్యక్రమాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: రాష్ట్ర ప్రజలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని దృఢనిశ్చయంతో ఉన్నారని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ చెప్పారు. కొట్టాడ సచివాలయం వద్ద ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. కొల్లేరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ పాలనలో నూతన ప్రభుత్వ భవనాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రజాసంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు అందరూ మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ కొల్లాటి పద్మావతి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు భట్రాజు శివాజీ, పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసులు, పల్లెవాడ పీఏసీఎస్ అధ్యక్షుడు గంగు అశోక్, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

భట్లపెనుమర్రులో వై ఏపీ నీడ్స్ జగన్



భట్లపెనుమర్రులో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ఇందిర, నాయకులు

భట్లపెనుమర్రు(మొవ్వ): బలహీన వర్గాలకు మేలు జరగాలన్నా, ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలన్నా మళ్లీ రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలని మొవ్వ ఎంపీపీ కొండేటి ఇందిర సూచించారు. మొవ్వ మండలం భట్లపెనుమర్రు గ్రామ సచివాలయంలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సచివాలయం వద్ద ఎంపీపీ కొండేటి ఇందిర, గ్రామ సర్పంచ్ మట్టా ఇందిర, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, సచివాలయాల మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మా నమ్మకం నువ్వే జగన్ కిట్లు అందజేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు చలసాని వెంకటరత్నం, అంగడాల నరేష్, కొండేటి చందు, మట్టా సతీష్, పెనుమత్స యేసురత్నం, గొరిపర్తి శ్రీను పాల్గొన్నారు.

సంక్షేమ రాజ్యం జగన్‌తోనే సాధ్యం



ముదినేపల్లిలో మాట్లాడుతున్న ఎంపీపీ రామిశెట్టి

ముదినేపల్లి రూరల్: రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యపడుతుందని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. ముదినేపల్లి-2 సచివాలయ పరిధిలో ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలంటే.. కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. తొలుత వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి సచివాలయ పరిధిలో అమలుచేసిన సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించారు. సమావేశంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, సొసైటీ అధ్యక్షురాలు మన్నెం రమాదేవి, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అల్లాభక్షు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మోత్రు ఏసుబాబు, నిమ్మగడ్డ భిక్షాలు, శీలం రామకృష్ణ, రమణ నాగరాజు, కొల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

దండిగానపూడిలో రూ.15.55 కోట్లతో అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న ఎంపీపీ పెయ్యల ఆదాం

గుడివాడటౌన్(నందివాడ): ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం నందివాడ మండలం దండిగానపూడి సచివాలయంలో గురువారం జరిగింది. ఎంపీపీ పెయ్యల ఆదాం గ్రామానికి గత నాలుగున్నర ఏళ్లలో జరిగిన అభివృద్ధి పనుల వివరాల శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్లలో దండిగానపూడి సచివాలయ పరిధిలో గల 4,552 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.15 కోట్ల 55 లక్షల నిధులు అందజేశారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.భావన్నారాయణ, ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, దండిగానపూడి సర్పంచ్ జాజుల జ్యోత్స్నాదేవి, గండేపూడి సర్పంచ్ కె.సత్యన్నారాయణ, పానుకుమాడు సర్పంచ్ తెనాలి అరుణకుమారి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కందుల నాగరాజు, సచివాలయాల కన్వీనర్ టి.సుబ్రహ్మణ్యం, గ్రామ కార్యదర్శి సీహెచ్ కుమార్‌రావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



కైకలూరు: ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) చెప్పారు. ఆయన నివాసం వద్ద వెలంపేటకు చెందిన గులిపల్లి పోలయ్యకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.65 వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో మూడెడ్ల గౌరి నాయుడు, గులిపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

పేదలకు అండగా జగనన్న ప్రభుత్వం

గుడ్లవల్లేరు: పేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు జగనన్న ప్రభుత్వం అండగా ఉందని ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి అన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమం కింద పెంజెంద్రలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల వలన లబ్ధి పొందిన లబ్ధిదారులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి, సర్పంచి కె.అర్జునరావు, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ రెహ్మాన్ పాల్గొన్నారు.

జనరంజకంగా జగన్ పాలన

మండవల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన జనరంజకంగా సాగుతోందని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ తిరుపతి వెంకన్న అన్నారు. మండలంలోని కొవ్వాడలంకలో గురువారం ఏపీకి జగనన్నే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు.

పెదమద్దాలిలో వై ఏపీ నీడ్స్ జగన్

పెదమద్దాలి(పామర్రు): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగాలంటే అందరం కలిసి మళ్లీ జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ అన్నారు. పెదమద్దాలి గ్రామ సచివాలయం పరిధిలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామానికి సీఎం జగన్ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరించారు. పార్టీ జెండాను ఎగురవేశారు. మా నమ్మకం నువ్వే జగన్ కరపత్రాలను ఆవిష్కరించారు.

దేశ సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించాలి

నిమ్మకూరు(పామర్రు): సమాజంలో భారత దేశ సంస్కృతి సంప్రదాయాలు అణగారి పోకుండా కాపాడాలని ఏకల్ అభియాన్ సంస్థ కృషి చేస్తోందని ఉత్తరాంధ్ర సంభాగ్ ప్రముఖ్ జీవీఎస్ఎస్ శాస్త్రి అన్నారు. పామర్రు మండలం నిమ్మకూరులో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోని కల్యాణమండపంలో ఏకల్ అభియాన్ సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన చదువు, సంస్కారం, ఆచార సంప్రదాయాలు అనే అంశంపై కృష్ణాజిల్లాలోని 60 గ్రామాల హిందూ ప్రతినిధులకు ఇస్తున్న శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. జిల్లా ప్రముఖ్ ఎస్.సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏకల్ కార్య ప్రముఖులు పి.సుష్మ, బండారు మంగమ్మ, వై.మాలతి, విశ్వ హిందూ పరిషత్ జిల్లా ప్రతినిధి పీఎంఎస్‌ప్రసాద్, పామర్రు సమితి ప్రముఖులు పొనుగుమాటి లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా పథకాలు

కలిదిండి: కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని ఎంపీపీ చందన ఉమామహేశ్వర రావు అన్నారు. కోరుకొల్లు-2లో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కోరుకొల్లు సచివాలయం-2 ద్వారా గ్రామ ప్రజలకు రూ.29.49 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారన్నారు. అనంతరం ఎంపీపీ వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి సంక్షేమ పథకాల పట్టికను ప్రారంభించి, పార్టీ జెండాను ఎగరవేశారు. గ్రామంలో పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు అంకెం నరసయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు చెన్నంశెట్టి సోమేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పంచాయతీకి కంప్యూటర్ వితరణ

జమీదింటకుర్రు(పెదపారుపూడి): పంచాయతీకి దాతలు ఇస్తున్న సహకారం మరవలేదని సర్పంచ్ పుణుకొల్లు శివరామప్రసాద్ అన్నారు. మండలంలోని జమీదింటకుర్రు పంచాయతీకి తిపిర్నేని లక్ష్మీ పెరుమాళ్లు, ప్రభావతి జ్ఞాపకార్థం వారి కుమారుడు తిపిర్నేని ప్రభాకరరావు సుమారు రూ.71 వేల విలువ కలిగిన కంప్యూటర్, టేబుల్, కుర్చీలను గురువారం వితరణగా ఇచ్చారు.

షష్ఠి ఉత్సవాలకు శ్రీకారం

ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ షష్ఠి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు పాలకవర్గ సభ్యులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. షష్ఠి ఉత్సవాలు వచ్చే నెల 17 నుంచి 29 వరకు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి గురువారం ఎమ్మెల్యే రాట వేసి పనులను ప్రారంభించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే డీఎన్నార్ అందజేశారు. గురజకు చెందిన గద్దం రాజకుమారికి రూ.60 వేలు, పోకల లీలాప్రసాద్‌కు రూ.3.5 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, ఆలయ చైర్మన్ శొంఠి నాగరాజు, ఏసీ నేల సంధ్య, పాలకవర్గ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరు పర్యవేక్షణ

మండవల్లి: మండవల్లి వ్యవసాయ సబ్ డివిజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జరిగిన సమీక్ష సమావేశంలో డివిజన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల తీరుతెన్నుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముదినేపల్లిలో 19, మండవల్లిలో 4 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని ఏడీఏ వెంకటమణి తెలియజేశారు. ముదినేపల్లిలో 2వేల ఎకరాల వరకు కోతలు జరిగాయని, వెయ్యి మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం ఇప్పటివరకు కొనుగోలు జరిగిందని, మండవల్లిలో 1430 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ జరిగిందని ఆమె పేర్కొన్నారు.

అవినీతి నిర్మూలనతోనే దేశాభివృద్ధి

మండవల్లి: అవినీతి నిర్మూలనతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ వీవీఆర్‌కే సుబ్రహ్మణ్యం అన్నారు. విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక ఇండియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మండవల్లి హైస్కూల్‌లో జరిగిన వ్యాసరచన పోటీలలో విజేతలకు గురువారం ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి హెచ్‌ఎం ఎం.ప్రసాద్ అధ్యక్షత వహించారు. స్థానిక బ్యాంక్ మేనేజర్ బి దుర్గారావు సమగ్రత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో లీడ్ జిల్లా మేనేజర్ టీఎస్ జయవర్ధన్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి

- ఎంపీపీ గద్దే పుష్పరాణి
- ఏపీకి జగనన్నే ఎందుకు కావాలో ప్రజలకు తెలియజేస్తాం



లింగవరంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎంపీపీ, ప్రజాప్రతినిధులు, అధికారులు

గుడివాడరూరల్: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అర్థమయ్యే విధంగా వివరించి చైతన్యవంతం చేస్తామని ఎంపీపీ గద్దే పుష్పరాణి అన్నారు. మండల పరిధిలోని లింగవరం సచివాలయం వద్ద ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలసి గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ లింగవరం సచివాలయం పరిధిలో ఇప్పటివరకు 4520 మంది రూ.13,83,89,877 కోట్లు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ(డీబీటీ) కింద లబ్ధిపొందారని, మరో 1654 మంది రూ.5,74,27,259 కోట్లు పరోక్ష ప్రయోజనాల (నాన్ డీబీటీ)కింద లబ్ధిపొందారని వెరసి మొత్తం రూ.19,58,17,136 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ మాట్లాడుతూ జగనన్నే ఎందుకు కావాలనే విషయాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. తొలుత లింగవరం గ్రామానికి ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన శిలాఫలకాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చుక్కా నాగలక్ష్మి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, ఎంపీడీవో అనగాని వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు గద్దే రాము, కళ్లేపల్లి శంకరరావు, మండల స్థాయి అధికారులు, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో అన్నదానం మిన్న

గుడివాడ డీఎస్పీ శ్రీకాంత్



అయ్యప్పదీక్షాపరులకు అన్నదానం చేస్తున్న సీఐలు, పక్కన డీఎస్పీ శ్రీకాంత్

గుడివాడరూరల్: అన్నిదానాల్లో అన్నదానం చాలా గొప్పదని గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ అన్నారు. పట్టణంలోని బంటుమిల్లి రోడ్డులో ఉన్న అయ్యప్పస్వామి దేవస్థానంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మాలధారులకు గురువారం సద్ది కార్యక్రమాన్ని డీఎస్పీ శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తొలుత అయ్యప్పస్వామిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వన్‌టౌన్, టూటౌన్ సీఐలు కె.ఇంద్రశ్రీనివాస్, బి.తులసీధర్, దేవస్థానం అధ్యక్షుడు కొత్తా వీరయ్య, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు యక్కలి మణిదీప్, ప్రధాన కార్యదర్శి చెక్కా రామ్‌సుధీర్, కోశాధికారి సీహెచ్ మల్లిక్, దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.

విశ్వసనీయతకు మారు పేరు వైఎస్సార్‌సీపీ

ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్



ప్రభుత్వ పథకాలను వివరిస్తూ సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

కోసూరు(మొవ్వ): అవినీతికి తావు లేకుండా పలు సంక్షేమ పథకాలతో పాటు ప్రజా ప్రయోజనాల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మొవ్వ మండలం కోసూరు గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వలంటీర్లతో ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయా కుటుంబాలకు ఏ మేరకు లబ్ధి చేకూరిందో తెలియచేశారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చిన ప్రతి సమస్యకు తక్షణ పరిష్కార దిశగా అధికారులకు సూచనలిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ప్రజలు అంతర్గత రహదారులు కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ పెనుమూడి రమేష్, ఎంపీటీసీ డొక్కు భూలక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, సచివాలయాల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు గోగినేని పెరుమాళ్లు, వైస్ సర్పంచ్ దళపతి రావు, పీఏసీఎస్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ వీర కుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, గృహసారథులు పాల్గొన్నారు.

మంటాడలో రూ.35.91 కోట్లతో అభివృద్ధి



పమిడిముక్కల: మండలంలోని మంటాడ గ్రామంలో గురువారం ఏపీకి జగనే ఎందుకు కావాలి, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామంలో గత నాలుగున్నరేళ్లలో డీబీటీ కింద రూ.24.32 కోట్లు, నాన్ డీబీటీ కింద రూ.11.59 కోట్లు కలిపి మొత్తం రూ.35.91 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేసినట్లు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నందమూడి వీరమ్మ, ఎంపీటీసీ మేరుగ లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యలమంచిలి గణేష్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, సచివాలయ కన్వీనర్‌లు దారపు రమాదేవి, ధూళిపూడి వీర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగల దొంగలున్నారు జాగ్రత్త!

తోట్లవల్లూరు: విద్యుత్ తీగల చోరీ విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉయ్యూరు ట్రాన్స్‌కో ఈఈ కృష్ణానాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గత రెండు రోజులుగా తోట్లవల్లూరు లంకలో విద్యుత్ మోటార్ల వద్ద గుర్తు తెలియని వ్యక్తులు రాగితీగ కోసం విద్యుత్ వైర్లను చోరీ చేస్తున్నారన్నారు. సుమారు 30 మోటార్లకు సంబంధించిన వైర్లు ఇప్పటివరకు చోరీ అయ్యాయని ఆయన తెలిపారు. అపరిచిత వ్యక్తుల గురించి ఏ సమాచారం ఉన్నా విద్యుత్, పోలీసు అధికారులకు అందించాలని కృష్ణానాయక్ సూచించారు.

కుష్ఠు వ్యాధిపై అప్రమత్తం

తోట్లవల్లూరు: కుష్ఠు వ్యాధి నియంత్రణపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని లెప్రసి జాయింట్ డైరెక్టర్ ఎస్.దేవసాగర్ సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఆరోగ్య సిబ్బందితో సమావేశమై కుష్ఠు వ్యాధి నియంత్రణపై తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కలిగించారు.ప్రతి ఆరు మాసాలకు ఒక సారి సర్వే జరపాలని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ మాధవి, ఎంపీహెచ్ఎస్ అనిల్‌కుమార్, హెచ్‌వీ రోహిణి పాల్గొన్నారు.